


www.manavaarthamirror.com

మన

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం

19 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## భోగాపురం వెళ్లాల్సిన విమానానికి బాంబు బెదిరింపు

- శంషాబాద్-భోగాపురం ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు
- ఈ-మెయిల్ ద్వారా అధికారులకు అందిన సమాచారం
- ఎయిర్‌పోర్టులో సీఐఎస్ఎఫ్ విస్తృత తనిఖీలు
- బెదిరింపు మెయిల్‌పై నిఘా వర్గాల ఆరా

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి: హరీశ్

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు





## వందేమాతరం అంటే నాటి బ్రిటీష్ పాలకులకు, నేటి కాంగ్రెస్‌కే భయం: బండి సంజయ్

- వందేమాతరం విషయంలో కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు
- స్వాతంత్ర్య దినోత్సవాల్లో వందేమాతరం గీతాలాపనను అడ్డుకోవడం దురదృష్టకరం
- నాటి బ్రిటీష్ పాలకులకు, నేటి కాంగ్రెస్ నేతలకు ఈ విషయంలో తేడా కనిపించడం లేదని వ్యాఖ్య
- దేశంలో కేవలం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఆరోపణ
- ఆ పార్టీలకు సరైన బుద్ధి చెప్పాలన్న బండి సంజయ్

# 22-ఏ భూముల రిజిస్ట్రేషన్లకు అడ్డంకులు లేకుండా చర్యలు: సీఎం రేవంత్

### ప్రైవేట్ భూములకు ఒక్క అంగుళం కూడా ఇబ్బంది రానివ్వం.. 22-ఏ జాబితాపై రెండు రోజుల్లో పరిశీలన

హైదరాబాద్, ఆగస్టు 18:లి 22-ఏ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ల అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ తీసుకున్న ఆస్తి 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్నట్లయితే, రెవెన్యూ అధికారులు లిరెండు రోజుల్లోగా పరిశీలన పూర్తి చేయాలనిలి సీఎం ఆదేశించారు. పరిశీలనలో అది ప్రైవేట్ భూమిగా తేలితే వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

**తప్పులు లేకుండా తుది జాబితా**

22-ఏ జాబితాలో ఉన్న భూములను జిల్లా కలెక్టర్లు క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారం కోసం సరైన జాబితాను రూపొందించాలని సీఎం ఆదేశించారు. జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు తమ భూ హక్కుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం తెలిపారు. లిప్రైవేట్ భూములకు సంబంధించి ఒక్క అంగుళం భూమికి కూడా ఇబ్బంది రానివ్వబోమనిలి స్పష్టం చేశారు.

**దళారులను ఆశ్రయించొద్దు**

22-ఏ భూముల వ్యవహారంలో దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఈ అంశంపై వస్తున్న పుకార్లు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అధికారులు కోరారు. "ప్రజల



ఆస్తి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటాం"లి అని ప్రభుత్వం స్పష్టం చేసింది.



## పెట్టుబడులే లక్ష్యం సీఎం రేవంత్ 10 రోజుల విదేశీ పర్యటన

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి : కవిత

- భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత
- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ





## రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ.. మేం చేసి చూపించాం: తుమ్మల

- రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్న మంత్రి తుమ్మల
- గతంలో విడతలవారీగా చెల్లించి రైతులపై రూ.2,630 కోట్ల వడ్డీ భారం మోపారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విడతలో రూ.20,617 కోట్లు మాఫీ చేసిందని వెల్లడి

## పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా బీసీలకు వెన్నుదన్ను.. అసెంబ్లీలో చంద్రబాబు చారిత్రక ప్రకటన

### స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు పునరుద్ధరణ

- అసెంబ్లీ వేదికగా చారిత్రక నిర్ణయం ప్రకటించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో 28 జిల్లా పరిషత్‌ల ఏర్పాటు, మేయర్లు, ఛైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికలు
- బీసీ రిజర్వేషన్లు తగ్గించి గత ప్రభుత్వం ద్రోహం చేసిందన్న ముఖ్యమంత్రి
- పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు బీసీలకు అండగా ఉంటామని స్పష్టీకరణ









# సేవాతత్పరుడు, సామాజికవేత్త

# డా, కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుక నేడే .!

**-12 సంవత్సరాల నిరంతర ప్రజా సేవకు కపిల్ కు అందిన అరుదైన అవార్డులు.!**

**-డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదినంలో పాల్గొని వారిని ఆశీర్వదిద్దాం.! వారు సేవలను ప్రోత్సహిద్దాం.!**

**-డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదినం సందర్భంగా మన వార్త మిర్రర్ గణేష్ సాగర్ స్పెషల్ స్టోరీ**

యుక్త వయసులోనే ప్రజాసేవ కు అంకితమై నిత్యం అనాధల పాఠశాల విద్యార్థులకు, నిరుపేద అభాగ్యుల కు, వృద్ధాశ్రమ వృద్ధులకు, నిరుపేద బస్తి వాసుల సేవకై "కంకణ బద్ధుడై" ప్రభుత్వ పాఠశాలలో బలోపేతంకై అనేక కార్యక్రమాలు చేస్తూ.! హిందూ ధర్మ పరిరక్షకుడిగా హనుమాన్ జయంతి ఉత్సవాలను, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో తన సమితి సభ్యులతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలకు వెళ్లే కార్మికులకు అండగా నిలుస్తూ.! సేవే లక్ష్యంగా 12 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రజలకు సేవ చేస్తూ భాగ్యనగరంలో ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న యువ నేత, సామాజికవేత్త డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ 48వ జన్మదినం నేడే వారిని ఆశీర్వదిద్దాం.! వారి సేవలకు మద్దతునిద్దాం.!

**12 సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు అతి పెద్ద యూనివర్సిటీల నుంచి దక్కిన అరుదైన అవార్డులు**

**1 దేస్ స్ప్రింగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ, జై భీమ్ యూనివర్సిటీ ఫౌండేషన్ వారిచే గౌరవ డాక్టరేట్**

**2 ది ప్రైడ్ ఆఫ్ గ్లోబల్ ఐకాన్ 2026 ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డు**

**3 ఏ.పీ.జే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ జాతీయ పురస్కారం**

4 భాగ్యనగరంలో జరిగే దుర్గామాత ఉత్సవాల్లో, వినాయక చవితి ఉత్సవాల్లో, పలు కార్యక్రమాల్లో వారిని ముఖ్యఅతిథిగా పిలిచి ఎన్నో ప్రశంసా పత్రాలను అందిస్తూ, ఎన్నో జ్ఞాపికలు అందిస్తున్నారు వారి సేవకు ఏది ఇచ్చినా తక్కువే అని అంటారు సేవా సమితి సభ్యులు

డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ 48వ జయంతి వేడుకలను సమితి సభ్యులు, అభిమానులు సొంత ఖర్చులతో నిర్వహించడం అభినందనీయం.!కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ 48వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు, అభిమానులు వారే వారికి తోచిన డబ్బులు జమ చేసుకొని వారి అధ్యక్షుల జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించాలని ఉద్దేశంతో గత పది రోజుల నుంచి ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నుంచి ఎల్ బి నగర్ పలు పార్టీల నాయకులను కలిసి డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుకకు హాజరుకావాలని పలువురు నాయకులను ఆహ్వానించారు.

**నేటి కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు సామాజికవేత్త, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన మహోత్సవంలో పాల్గొని వారిని "ఆశీర్వదిద్దాం.! వారి సేవలను భాగ్యనగరంలో విస్తరించేలా.. వారికి బలం చేకూరేలా చేద్దాం.! జై కృష్ణ ...జై కృష్ణ గోపాల**



## ఆలూరు ప్రాథమిక పాఠశాలలో 'ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్' ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 18 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాల లో జిల్లా విద్యాశాఖాధికారి (డిఈ ఓ) శ్రీ రాము, ఏ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీ నల్లాల స్వామి, ఉప సర్పంచ్ శ్రీ మహేష్ రెడ్డి కలిసి ఆలూరు ప్రాథమిక పాఠశాలలో 'ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్'ను మంగళవారం రోజున ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ ) ద్వారా విద్యాబోధన అధికారికంగా ప్రారంభమైందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు ఎంతో ఆనందంగా, సులువుగా తెలుగు, ఇంగ్లీష్, గణితాంశాలలో వేగంగా నైపుణ్యాలు సాధిస్తున్నారని కొనియాడారు.అనంతరం డి ఈ ఓ, ఏ ఎం ఓ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల అభ్యసన ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి - శ్రీ రాఘవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సతీష్, ఏఏ పీసి చైర్మన్ - శ్రీ విజయ, పాఠశాల విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ - చిలుక సంజీవ్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు - నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ గంగాధర్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సునీత, సాయికృష్ణ, రమేష్ రెడ్డి, రాజేశం, మానస, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మైతాపూర్ గ్రామంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వర్ధంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 18

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన నేతాజీ చిత్రపటానికి బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటాలను, ఆయన చూపిన వీరత్వాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అంటూ ఆయన యువతలో నింపిన చైతన్యం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ ప్రతినిధులు సద్ది మహిపాల్ రెడ్డి లక్ష్మీనారాయణ రాజనాల మధు శివ నీతి కృష్ణయ్య గంప ఆనందం సద్ది జైపాల్ శ్రీను రాకేష్ అనిల్ గంగ మల్లయ్య రాజేష్ డివివిధ విభాగాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నేతాజీకి జోహార్లు అర్పించారు.



## అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఒడ్డెర కాలనీ అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ సౌకర్యం లేదని తెలుసుకున్న గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు సూర మాధురి-మురళి దంపతులు స్వచ్ఛందంగా ఫ్యాన్ అందజేశారు. చిన్నారుల ఇబ్బందులను గమనించి ఆయన ఫ్యాన్ కొని ఇవ్వడంతో అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన చేసిన సేవకు గుర్తుగా చిన్న సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు రోజా-గణేష్ దంపతులు 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సహాయాలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోదాస్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి అమీర్, అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు నవ్య శ్రీ, స్కూల్ చైర్మన్ నరసమ్మ, వార్డు సభ్యులు వెంకటి, లక్ష్మీనారాయణ, వెంకమ్మ, ఆయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. గౌడ సంఘ సభ్యులందరూ పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పాపన్న గౌడ్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్ మాట్లాడుతూ అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని ఆయన అన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి రెడ్డి, ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్, నాయకులు మైపతి రెడ్డి, కంటే విష్ణు, కొల్లూరు వేణు, కోడిపెల్లి స్వామి రెడ్డి, గౌడ సంఘం ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్య గౌడ్, కోశాధికారి నేరెళ్ల గంగాధర్, గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది

**-కొత్త రేషన్ కార్డుల పై ప్రధానమంత్రి, కేంద్రమంత్రి శ్రీ ఫోటోలు వేయాల్సిందే.**

**-బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్**



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 18 కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి ఫోటోతో సహా కేంద్ర ఆహార శాఖ మంత్రి ఫోటోలు కచ్చితంగా ముద్రించాల్సిందేనని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. అసలే తెలంగాణ రాష్ట్రం అప్పులతో నడుస్తుంటే కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు అంటూ 600 కోట్ల ప్రజాధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందశీటూ పాత రేషన్ కార్డుల వల్ల ఎప్పుడైనా ప్రజలకు బియ్యం పంపిణీ ఏనాడైనా ఆగిందా అంటూ ప్రశ్నించారు. వన్ నేషన్ వన్ రేషన్ పద్ధతి ద్వారా దేశంలోని ఏ రేషన్ దుకాణం ద్వారానైనా సరుకులు తీసుకునే సౌకర్యం కల్పిస్తే ప్రధానమంత్రి కేంద్ర ఆహార శాఖ మంత్రి ఫోటోలను ఎందుకు ముద్రించడం లేదన్నారు. ప్రతి లభిదారుడికి ఇచ్చే ఆరు కిలోల బియ్యం లో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేవేనని కేవలం ఒక కిలో ఇచ్చి ఇత్తువేసి పొత్తు కలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దల ఫోటోలు మాత్రమే ముద్రించడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణీ చేసిందని ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తుందని దొడ్డు రకం బియ్యం 30 రూపాయలు ఉంటే సన్న రకం బియ్యం 50 రూపాయలు ఉందని వీటి మధ్య ఉన్న వ్యత్యాసం 20 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు. భారత ఆహార భద్రత చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తేనే రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లు కొనుగోలు చేస్తుందని అట్టివడ్లను మిల్లింగ్ చేసి లబ్ధిదారులకు అందిస్తున్నందుకు కేంద్రం రాష్ట్రానికి కమిషన్ చెల్లిస్తుందని ఇందులో రాష్ట్ర ప్రభుత్వం పాత్ర శూన్యమని వడ్ల కొనుగోలు సమయంలో సంచి, దబ్బునం, సుతిలి, హమాలి ఖర్చులతో సహా కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని ఇది దాచి రాష్ట్ర ప్రభుత్వ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేట అన్నారు. గతంలో పంపిణీ చేసిన రేషన్ సరుకుల బ్యాగులపై కూడా ప్రధానమంత్రి కేంద్ర ఆహార శాఖ మంత్రి ఫోటోలు ముద్రించకపోవడం దారుణమని ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంతెంత అనే వివరాలతో ప్రధానమంత్రి కేంద్ర ఆహార మంత్రి ఫోటోలతో సహా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కొత్తగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ కార్డులపై వీరి ఇరువురి ఫోటోలు ముద్రించాల్సిందేనని డిమాండ్ చేశారు.



## వెంకటాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా వేముర్ల సతీష్

వార్త మిర్రర్ మందమర్రి, ఆగస్ట్18

మందమర్రి మండలం లోని వెంకటాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులుగా వేముర్ల సతీష్ మాదిగను ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జిలు తైదల జంపన్న, ఆసంపెల్లి శివకుమార్ లు నియమించారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటి గౌరవ అధ్యక్షులుగా మీరు రమేష్, ప్రదాన కార్యదర్శిగా పొన్నాల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గా పొన్నాల శశికాంత్, వేల్పుల రాహుల్, కార్యదర్శులుగా వేల్పుల సాగర్, మెరుగు సాయి, ప్రచార కార్యదర్శిగా ఆత్కూరి శివ, సహాయ కార్యదర్శిగా మెరుగు ప్రభాకర్, కోశాధికారిగా రామగిరి పవన్, కార్యనిర్వాహక సభ్యులుగా వేల్పుల సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి తైదల జంపన్న మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవం కోసం మాదిగ జాతి ఐక్యతకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతం చేస్తానన్నారు.



# నిర్మాతగా సమంత

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఝుఝుత్ష్ట్రు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హోం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# 90 కాస్ట్యూమ్స్‌లో



ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు. అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.



# వచ్చే నెలలో కొత్త హంగామా




# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్విరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్విరాజ్ సుకుమారన్ హోం బ్యానర్ పృథ్విరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.